# Dr. K.K.R GOWTHAM EDUCATIONAL INSTITUTIONS :: A.P

**Sub : Telugu** **Time : 3. 15 Mins**
**Class : X ( State)** **PRE-FINAL EXAM - 1 (2019-20)** **Marks : 70**

**I. భాషాంశాలు**

**1. ఈ క్రింది అతి లఘు సమాధాన ప్రశ్నలకు గీతగీసిన పదాలకు అడిగిన విధమాగా ఒక పదంలో జవాబు వ్రాయండి.** ***8×1=8 మా***

అ) దేశ ఘనతను చాటాలి – గీత గీసిన పదానికి అర్థం వ్రాయండి.

ఆ) దశరథుని కుమారుడు – అనే వ్యుత్పత్త్యర్థం గల పదం వ్రాయండి.

ఇ) ఆగ్రహం అన్నింట పనికిరాదు – గీత గీసిన పదానికి రెండు పర్యాయపదాలను వ్రాయండి.

ఈ) కొమ్మను రక్షించాలి – గీత గీసిన పదానికి రెండు నానార్థ పదాలు వ్రాయండి.

ఉ) విజ్ఞానం పొందాలి – గీత గీసిన పదానికి వికృతి పదం వ్రాయండి.

ఊ) వ్యాసుడు కాశీలో ప్రవేశించాడు. అక్కడ ఏ ఒక్క పుణ్యాంగన ఆహారం పెట్టలేదు. సూర్యోదయం అయిన భిక్ష దొరకలేదు. కోపోద్రేకాన్ని పొందాడు. కాశీ నగరంపై ఆగ్రహం వ్యక్తం చేశాడు.
ఈ వాక్యాలలోని సవర్ణదీర్ఘ సంధి పదాన్ని గుర్తించి, వ్రాయండి.

ఋ) యథాశక్తిగా కృషి చేయాలి – గీత గీసిన పదానికి సమాసం పేరును వ్రాయండి.

ౠ) నేరం చేస్తే శిక్ష పడుతుంది – ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యము?

**2. ఈ క్రింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి, ఆ జవాబును సూచించే పదాన్ని రాయండి.** ***2×1=2 మా***

అ) హనుమంతుడు సముద్రమును దాటెను. మహాత్ములకు సాధ్యము కానిదేమున్నది. – ఈ వాక్యాల్లోని అలంకారాన్ని గుర్తించి వ్రాయండి.

**A)** అర్థాంతరన్యాసాలంకారం **B)** అతిశయోక్తి అలంకారం **C)** రూపకాలంకారం

ఆ) భాస్కరా! – ఇది ఏ గణము?

**A)** 'ర' గణము **B)** 'జ' గణం **C)** 'మ' గణం

**3. ఈ క్రింది పదాలను ఉపయోగించి అర్థవంతములైన వాక్యాలు రాయండి.** ***2×1=2 మా***

అ) సాన్నిధ్యం ఆ) సమయసందర్భాలు

**II. అవగాహన – ప్రతిస్పందన**

**4. ఈ క్రింది పద్యాలలో ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయండి.** ***1×5=5 మా***

శివరాజంతట మేల్మొసుంగుఁదెరలో – స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిఁబోలు నా యవనకాంతారత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱఁగ జూచి పల్కె "వనితారత్నంబు లీ భవ్యహైం
దవభూజంగమ పుణ్యదేవతలు, మాతా ! తప్పు సైరింపుమీ!

**(లేదా)**

పట్టుగ నీశ్వరుండు తన పాలిట నుండిపుడిచ్చినంతలోఁ
దిట్టక దీనదేహులను దేటగ లాలనఁజేసి, యన్నమున్
బెట్టు వివేకి మానసముఁబెంపొనరించుచు నూరకుండినన్
గుట్టుగ లక్ష్మిఁబొందుఁ, దరిగొండనృసింహా! దయాపయోనిధీ!

**5. ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. *5×1=5* మా**

తలనుండు విషము ఫణికిని
వెలయంగా తోకనుండు వృశ్చికమునకున్
తలతోకయనక యుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ!

**<u>ప్రశ్నలు</u>**

అ) ఫణికి విషం ఎక్కడ ఉంటుంది?

ఆ) తోకలో విషం దేనికి ఉంటుంది?

ఇ) ఖలునకు విషం ఎక్కడ ఉంటుంది?

ఈ) ఖలుని స్వభావం ఎలా ఉంటుంది?

ఉ) ఈ పద్యానికి మకుటం ఏది?

**6. ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. *5×1=5* మా**

ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి. చారిత్రాత్మకంగా అమరావతికి విశిష్టమైన స్థానం ఉంది. బుద్ధుని పాదస్పర్శతో పునీతమైన ప్రాంతమిది. ఇక్ష్వాకులు మొదలు ఎందరో రాజులు ఈ ప్రాంతాన్ని పాలించారు. ఆయా రాజుల పరిపాలనా విధానాలు, మతాచారాలు, సంస్కృతీ సంప్రదాయాలు అమరావతిపై గట్టి ప్రభావాన్ని చూపాయి. అందువల్లనే అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు సాంస్కృతిక రాజధాని అయింది. అమరావతిని మొత్తం మూడు దశల్లో 35 సంవత్సరాలలో సర్వాంగ సుందరంగా నిర్మిస్తారు. అమరావతి నగర నిర్మాణానికి రైతులు భూములను ఇచ్చి తమ వదాన్యతను చాటుకున్నారు . సింగపూర్, జపాన్ దేశాల భాగస్వామ్యంతో ఆకాశహర్మ్యాలు, ఉద్యానవనాలు, సరస్సులు నిర్మించబడతాయి. అనతికాలంలోనే వెలగపూడిలో నూతన సచివాలయం, శాసనసభ, శాసనమండలి భవనాలు అందుబాటులోకి వచ్చాయి. అమరావతి నగరం శరవేగంగా అభివృద్ధి చెందడానికి మన ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయం, రాష్ట్ర ప్రజలందరు నిస్స్వార్థంతో అమరావతి నగర నిర్మాణానికి సహకరించాలి.

**<u>ప్రశ్నలు</u>**

అ) ఆంధ్రుల నూతన రాజధాని ఏది?

ఆ) అమరావతి ఎవరి పాదస్పర్శతో పునీతం అయింది?

ఇ) అమరావతిని ఎన్ని దశల్లో నిర్మిస్తారు?

ఈ) అమరావతి శరవేగంగా అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్నది ఎవరు?

ఉ) పై పేరా చదివి ఒక ప్రశ్నను తయారు చేయండి.

**7. ఈ క్రింది వాక్యాలను చదవండి. కథానుగుణంగా ఆ వాక్యాలు ఏ కాండకు సంబంధించినవో గుర్తించి , ఆ కాండల పేర్లను రాయండి. *5×1=5* మా**

అ) వాలి, సుగ్రీవుల మధ్య యుద్ధం భీకరంగా సాగింది.

ఆ) త్రిజట తన స్వప్న వృత్తాంతాన్ని సీతకు చెప్పింది.

ఇ) విశ్వామిత్రుడు రామలక్ష్మణులతో కలిసి మిథిలా నగరంలో ప్రవేశించాడు.

ఈ)	కైకేయి కోరిన రెండు వరాలు విని దశరథుడు కృంగిపోయాడు.

ఉ)	ఇంద్రుడు మాతలితో పాటు తన దివ్యరథాన్ని రాముని కోసం పంపించాడు.

## III. వ్యక్తీకరణ – సృజనాత్మకత

**అ. ఈ క్రింది ప్రశ్నలకు నాలుగు వాక్యములు మించకుండా లఘు సమాధానాలు రాయండి.**

***9×2=18 మా***

8. శ్రీనాథుని కవి పరిచయం రాయండి.
9. 'శతకం' అనే ప్రక్రియను వివరించండి.
10. 'జానపదుని జాబు' పాఠ్యభాగ రచయిత గురించి రాయండి.
11. 'మా ప్రయత్నం' పాఠ్యభాగ ప్రక్రియను వివరించండి.
12. ఆచార్య నాగార్జునుని గురించి రాయండి.
13. 'చిత్రగ్రీవం' తండ్రి పక్షి గురించి రాయండి.
14. దశరథుని రెండు వరాలు కోరిన కైక పాత్ర స్వభావాన్ని రాయండి.
15. "నా తండ్రే, నాకు పాలకుడు. గురువు. హితుడు. ఆయన ఆదేశించాలే కాని, విషాన్ని తాగడానికైనా, సముద్రంలో దూకడానికైనా నేను సిద్ధమే" అని రాముడు కైకతో పలికిన మాటలను బట్టి, మీరు ఏమి గ్రహించారు?
16. శ్రీరాముడు వాలిని చంపడం ధర్మమా ? కాదా ? వివరించండి.

**ఆ. ఈ క్రింది ప్రశ్నలకు పది వాక్యములు మించకుండా వ్యాసరూప సమాధానాలు రాయండి.**

***4×5=20 మా***

17. "స్త్రీ రత్నములు పూజ్యులు " అన్న శివాజీ మాటలను మీ సొంత అనుభవాల ఆధారంగా సమర్థించండి?

**(లేదా)**

మానవ ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడున్నాయని కవి వర్ణించాడు కదా! దీనిని నీవు ఎలా సమర్థిస్తావు?

18. 'గోరంత దీపాలు ' పాఠ్యభాగంలో వృద్ధుని పాత్ర స్వభావాన్ని, అతని గొప్పతనాన్ని వివరించండి.

**(లేదా)**

చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనడానికి కారణాలను వివరించండి.

19. వాలి, సుగ్రీవుల వైరానికి గల కారణాలను వివరించండి.

**(లేదా)**

రామాయణం ఆధారంగా అన్నదమ్ముల అనుబంధాన్ని విశ్లేషించండి.

20. మరుగుదొడ్లవాడకంపై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా కొన్ని నినాదాలు రాయండి.

**(లేదా)**

పల్లెల అందచందాలను, అక్కడి ప్రజల అనుబంధాలను తెలియజేస్తూ మిత్రునికి లేఖ రాయండి.